ప్రజాశక్తి

ఆదివారం 27 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

15 నుంచి నిరుపేదలకు చేయూత

మార్గదర్శకుల ఎంపికపై ముమ్మర కసరత్తు - పి4 సర్వేలో ఎంపికైన బంగారు కుటుంబాల దత్తత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి-4 సర్వేలో నిరుపేదలుగా గుర్తించిన వారిని ఆదుకునేందుకు మార్గదర్శకుల ఎంపికకు జిల్లా అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో గత మార్చిలో నిరుపేదల గుర్తింపునకు నిర్వహించిన సర్వేలో ఎంపికైన 81,264 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శుల ఎంపికకు అధికారులు అన్వేషణ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 38,329 కుటుంబాలను ఆదుకునేందుకు 3242 మంది మార్గదర్శకులను గుర్తించారు. వీరికి ఆయా కుటుంబాలను దత్తత చేసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు అనుసంధానం చేస్తున్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 14న పొన్నెకల్లులో సిఎం చంద్రబాబు పి-4 గ్రామసభ నిర్వహించారు. 370 కుటుంబాల దత్తతకు పలువురు పారిశ్రామిక వేత్తలు, ధనికులు, వైద్యులను ఎంపిక చేశారు. వీరిలో కొంత మంది తరువాత విముఖత వ్యక్తం చేసినా పై డేటా సెంటర్ నిర్వాహకులు దాదాపు 101 కుటుంబాలను దత్తతకు ముందుకు వచ్చారు. తరువాత ప్రభుత్వం జిల్లా అధికారులపై వత్తిడి తెచ్చింది. వివిధ శాఖల ఆధ్వర్యంలోని పారిశ్రామిక వేత్తలు, వైద్యులు, వ్యాపార ప్రముఖకులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ఎన్ఆర్ఐలను సంప్రదింపులు జరిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఈ అంశంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి నిత్యం వివిధ తరగతుల ప్రజలు, వివిధ హోదాల్లో ఉన్న వారితో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎవరైనా జీవితంలో ఉన్నత స్థాయికి రావాలంటే ఎవరో ఒక్కరు చేయూతనివ్వాల్సిందేనని చెబుతూ ఈ సందర్భంగా పలువురు చేత స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు ఇప్పిస్తున్నారు. దీంతో కొంతమంది అధికారులు కొన్ని కుటుంబాల దత్తతకు ముందుకొచ్చారు. సిఎం చంద్రబాబు 250 కుటుంబాలను దత్తతకు ముందుకు రావడంతో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా క్రమంగా స్పందిస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి.

జనాభాలో ఉన్న 20 శాతం మంది పేద, నిరుపేదలను గుర్తించి వారిని జనాభాలో 10 శాతం వరకు ధనికులు దత్తత తీసుకుని వారి అభ్యున్నతికి కృషి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న విఐపిలు, వ్యాపార వేత్తల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. వారిని ఒప్పించడం, వారికి సంబంధించిన గ్రామాలు, పట్టణాల్లో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకునేలా ఒప్పిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం వసతి, సరైన జీవనం లేనివారిని గుర్తించేందుకు ఇప్పటికే పి-4 సర్వేలో జిల్లా మొత్తం మీద 81,264 బంగారు 2లో

మేడికొండూరులో ఎంపికైన కుటుంబాలతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి (ఫైల్)

గుంటూరులో డిఇఒ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

రెండు నెలలవుతున్నా జీతాలేవి?

గుంటూరు, పల్నాడు డిఇఒ కార్యాలయాల వద్ద బదిలీ ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఇటీవల విద్యాశాఖలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు, పల్నాడు డిఇఒ కార్యాలయాల ఎదుట ఉపాధ్యాయులు ధర్నాలు చేశారు. గుంటూరు ఈ సందర్భంగా గుంటూరు ధర్నాలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, నరసరావుపేట ధర్నాలో పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహన్‌రావు మాట్లాడారు. బదిలీలు పూర్తియ్యి రెండు నెలలు కావస్తున్నా ఆయా టీచర్లకు ఇంత వరకూ జీతాలు చెల్లించలేదన్నారు. 2024 జనవరి నుంచి మొత్తం 4 దఫాల డిఎలు వెంటనే ఇవ్వాలన్నారు. జులై 2023 నుండి ఇవ్వాల్సిన పిఆర్‌సిపై ప్రభుత్వం నోరు మెదపట్లేదని విమర్శించారు. వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్‌కు నోచుకోలేదని, వేలాది పాఠశాలలలో ఏకోపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. పేరుకు ఐదుగురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పని చేస్తున్నారని చెప్పారు. సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ 2లో

నరసరావుపేటలో డిఇఒ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

టిడిపి రైతుల వైపా.. దొంగల వైపా..?

- రైతుల కోసం పోరాడుతున్న వారిపై దాడులు దారుణం
- ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి
- రైతుసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో

ప్రజాశక్తి - అచ్చంపేట, క్రోసూరు

బంగారాన్ని పోగొట్టుకున్న రైతుల పక్షాన పోరాడుతున్న రైతుసంఘం నాయకుడిపై టిడిపి నాయకుడు దాడి చేయడం అంటే టిడిపి వారు రైతుల పక్షామా? దొంగల పక్షమా అని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య నిలదీశారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో రైతులు తమ బంగారాన్ని తనఖా పెట్టగా దాన్ని కాజేశారని, ఈ విషయంలో బాధితులకు న్యాయం కోసం పోరాడుతున్న రైతుసంఘం నాయకులు టి.హనుమంతరావుపై టిడిపి క్రోసూరు మండల అధ్యక్షుడు మోగల్ జాన్ దాడి చేయడం దారుణమని, అతన్ని ఆ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు భయపడబోమని, పోరాటాన్ని కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. దాడికి నిరసనగా, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం క్రోసూరు మండలం దొడ్లేరులో శనివారం 2లో

విద్యుత్ రంగం ప్రైవేటీకరణ కోసమే స్మార్ట్ మీటర్లు

విరమించుకోకుంటే దశలవారీ ఆందోళనలు : సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను వినియోగదారులపై బలవంతంగా రుద్దుతోందని, దీన్ని విరమించుకోకుంటే దశల వారీగా ఆందోళనకు పూనుకుంటామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి హెచ్చరించారు. బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ తమను గెలిపిస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేస్తామని ఎన్నికలప్పుడు హామీనిచ్చారని, అంతేకాకుండా స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండని నారా లోకేష్ చెప్పారని గుర్తు చేశారు. కానీ గెలిచిన తర్వాత మాట తప్పారని, విద్యుత్ చార్జీలు పెంచారని, స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయని, ప్రజలకు ఉపాధి దొరకట్లేదని, ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు తగ్గాయని అన్నారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత కల్పించాలని, 29 గ్రామాలలోని రాజధాని అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేయాలని, ప్రజలకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అస్తి పన్ను పెంపునకు ప్రణాళిక రూపొందించి అమలు జరుపుతుందని దీనికి వ్యతిరేకించాలని కోరారు. గృహ వినియోగదారులకు స్మార్ట్‌మీటర్లు బిగిస్తే ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సిపిఎం 2లో

సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

మలి విడతలో ఏడు గ్రామాలకే పరిమితం 8లో

15 నుంచి నిరుపేదలకు చేయూత

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలను గుర్తించారు. ఈ జాబితాల్లో లేని వారు నిజమైన పేదలుగా ఉన్న వారు బంగారు కుటుంబాలుగా ఎంపిక కాకుండా ఉన్నవారికి మరో అవకాశం ఇచ్చి సచివాలయాల్లో పేర్లు నమోదుకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు సచివాలయాల ఉద్యోగులు కొత్తగా మరికొంత మందిని బంగారు కుటుంబాలుగా ఎంపికకు కసరత్తు చేస్తున్నారు. వీరందరికి ఆగస్టు 8లోగా దత్తతకు మార్గదర్శకుల ఎంపిక పూర్తిచేయాలని, ఆగస్టు 15 నుంచి ఇందుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు సూచించింది. ప్రధానంగా చదువుకున్న నిరుద్యోగులకు ఉన్నత చదువులకు, నైపుణ్య శిక్షణ, వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం మార్గదర్శకులకు బాధ్యతగా ఉంచారు. పేదలకు విద్య, వైద్య సదుపాయాలు, స్థానిక ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థికంగా చేయూతనివ్వడం, సమాజంలో నిలదొక్కుకోవడానికి అండగా నిలబడాలని మార్గదర్శకులకు అధికారులు సూచిస్తున్నారు. అయితే ఈ విధానం ఆచరణలో ఎంత వరకు సత్ఫలితాలు ఇస్తుందో వేచిచూడాల్సిందే.

విద్యుత్ రంగం ప్రైవేటీకరణ కోసమే స్మార్ట్ మీటర్లు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ జిల్లాలో నల్లబర్లీ పొగాకు కొనగోలు కేంద్రాలు పెంచి రైతుల వద్ద వున్న మొత్తం పొగాకును కొనుగోలు చేయాలని, జిల్లాలోను, మంగళగిరి నియోజకవర్గంలోను, ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుంటూరు ఛానల్‌ను ప్రత్తిపాడు వరకు పొడిగించేందుకు, నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. అస్తవ్యస్తంగా వున్న రోడ్లు, డ్రెయినేజీ, వ్యవస్థలను మెరుగుపర్చాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, కె.నళినీకాంత్, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు, నాయకులు డి.శ్రీనివాసకుమారి, ఎల్.అరుణ, వి.జవహర్‌లాల్, కె.అజయ్‌కుమార్, డి.లక్ష్మీనారాయణ, ఎమ్.ఎ.చిష్టీ, దుర్గారావు పాల్గొన్నారు.

3న పి.వి.రమణకు సువర్ణ కంకణ ధారణ, గద్దర్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

గత పాతిక సంవత్సరాలుగా పాటే ప్రాణంగా జీవిస్తున్న ప్రజా వాగ్గేయకారుడు పి.వి. రమణకు 'సంస్కృతి', అమరావతి పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 3న స్థానిక బ్రాడీపేటలోని కొరటాల సమావేశ మందిరంలో సువర్ణకంకణధారణ, గద్దర్ అవార్డును ప్రదానం చేయనున్నట్లు సర్రాజు బాలచందర్, పి.విమల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, బి.రామాంజనేయులు, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రజాకవి పైడి జయరాజ్, డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, రాంపల్లి రమేష్, డాక్టర్ పోలే ముత్యం, ఎస్.బాలస్వామి పాల్గంటారని చెప్పారు. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుండి పలువురు గాయలు పాల్గొని ప్రజాగేయాలు ఆలపిస్తారన్నారు.

ప్రగడ కోటయ్యకు నివాళులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, శ్రమజీవుల కోసం పోరాడిన వ్యక్తి ప్రగడ కోటయ్య అని వక్తలు కొనియాడారు. మండలంలోని లగడపాడులో స్వాతంత్ర్య సమరయోధులు, చేనేత ఉద్యమ నాయకుడు ప్రగడ కోటయ్య 111వ జయంతి వేడుకలు భావన ఋషి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిల్లపల్లి సత్యం, పెదకూరపాడు నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెన్నంశెట్టి బాజీ, పెదకూరపాడు నియోజక వర్గం జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు గోలి యల్లమందయ్య, పిడిఎఫ్ కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు మాట్లాడారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఒకసారి శాసనమండలి సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా చట్టసభల్లో చేనేత హక్కుల కోసం తన గళాన్ని వినిపించిన నేత ప్రగడ కోటయ్య అని చెప్పారు.

పేదరిక నిర్మూలనే సుపరిపాలన లక్ష్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పేదరిక నిర్మూలనే సుపరిపాలన లక్ష్యమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని టిడిపి జెండాను ఆవిష్కరించారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలని 80 శాతం పూర్తి చేశామని అన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసుకొని, వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసి, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దరవూరి నాగేశ్వరరావు, బుజ్జిబాబు, కార్తీక్, కేదార్, సుదర్శనం, మాధవరావు, సోలనంబీ పాల్గొన్నారు.

దారి మళ్లింపుతో ఆటో బోల్తా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని చినకాకాని వద్ద జరుగుతున్న జాతీయ రహదారి పనుల నేపథ్యంలో దారి మళ్లింపు ప్రక్రియ ప్రమాదవరితంగా మారింది. జాతీయ రహదారిపై నుండి సర్వీస్ రోడ్డులోకి ట్రాఫిక్‌ను మళ్ళించడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తూ ఉన్న క్రమంలో శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. కాజ వైపు నుండి వెళ్తున్న ఆటో బోల్తా పడడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కాలు పూర్తిగా విరిగింది. ట్రాఫిక్ మళ్లింపు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదం జరగగా జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో సోషల్ మీడియాలో వార్తలు రావడంతో పోలీసులు అక్కడ ఒక చేరుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు నేపథ్యంలో దారి మళ్లింపు ప్రక్రియ సక్రమంగా చేపట్టాలని సరైన పద్ధతిలో చేయాలని కోరుతున్నారు.

రెండు నెలలవుతున్నా జీతాలేవి?

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. రకరకాల లిస్టులను అత్యవసరం అని, హడావుడిగా తెప్పించుకునే అధికారులు జీతాల విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతిరోజూ రకరకాల వివరాలు అప్‌లోడ్ పనులతో టీచర్లను బోధనకు దూరం చేస్తున్నారని, ఇది పరోక్షంగా ప్రభుత్వ విద్యను కాలరాయడమేనని అన్నారు. యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేశారన్నారు. ఒకవైపు టీచర్లకు శిక్షణిచ్చి, మరోవైపు బోధనకు ఆటంకం కల్పిస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఆన్‌లైన్ పనుల నుండి ఉపాధ్యాయుల్ని మినహాయించాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధంలేని 'పి4' వంటి విషయాలు కూడా అప్పగిస్తున్నారన్నారు. యాప్‌ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్ నందు అనేక సమాచారం నమోదు చేయాల్సి రావడంతో యాప్ సక్రమంగా పని చేయక ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా గుంటూరులో డిప్యూటీ డిఇఒ ఏసురత్నంకు, నరసరావుపేటలో డిఇఒ కార్యాలయ ఎడి వెంకటరమణకు వినతిపత్రాలు ఇచ్చారు. గుంటూరు ధర్నాలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, బి.పసాదు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, గుంటూరు నగర అధ్యక్షులు ఎం.చిన్నయ్య, ఉపాధ్యాయులు, నరసరావుపేటలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.ఖాసీంపీరా, సహాధ్యక్షులు జెవిడి నాయక్, కోశాధికారి రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుందరరావు, జిల్లా కార్యదర్శులు ఉషాసౌరిరాణి, కె.తిరుపతి స్వామి, జి.ఆంజనేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి రైతుల వైపా.. దొంగల వైపా..?

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీ, రాస్తారోకో చేశారు. 532 మంది రైతులకు రూ.రెండు కోట్ల నష్టం వాటిల్లిందని, రెండేళ్లుగా పోరాడడం ద్వారా 400 మంది రైతులకు నష్ట పరిహారం ఇప్పించగలిగామని, ఇంకా 135 మందికి న్యాయం కోసం పోరాడుతుండగా సంఘం నాయకుడు హనుమంతరావుపై దాడి చేయటం సిగ్గుమాలిన చర్యని కృష్ణయ్య మండిపడ్డారు. రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య, గుంటూరు విజయ్‌కుమార్, జి.రవిబాబు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మాట్లాడారు. అదాని స్మార్ట్ మీటర్లు బిగింపు అడ్డుకోకపోతే రూ.50 వేల వరకు నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. దొడ్లేరులో రహదారులు అధ్వానంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దొడ్లేరు గ్రామస్తులు అనంతవరం మీదగా క్రోసూరు వెళ్లడానికి, ఆవులు వారి పాలెం మీదుగా బెల్లకొండ వెళ్లడానికి పలు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సాగర్ నీటిని చివరి అయకట్టు వరకూ అందించాలన్నారు. అచ్చంపేట, క్రోసూరు మండలాల రైతులకు పులిచింతల ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కోరారు. కౌలురైతులకు అన్నదాత సుఖీభవను వర్తింపజేయాలన్నారు. దొడ్లేరు రైతులు పొలాల గుండా వెళుతున్న గ్యాస్ పైప్‌లైన్ల బాధిత రైతులకు సెంటుకు రూ.1400 చొప్పున ఇస్తామని కంపెనీ చెప్పగా రైతుసంఘం పోరాటం ద్వారా రూ.14 వేలు దక్కాయని తెలిపారు. క్రోసూరు, అచ్చంపేట రాజీవ్ నగర్ కాలనీలో మురుగు కాల్వ సమస్యను పరిష్కరించాలని, క్రోసూరులో సుమారు వెయ్యి కుటుంబాల నివాస ప్రాంతం రెవెన్యూ రికార్డులో ఉన్న చెరువు పోరంబోకును గ్రామకంఠంగా మార్చాలని కోరారు. రెవెన్యూ రికార్డుల్లో జీరో ఖాతా కింద నమోదైన రైతుల సాగు భూముల ఆన్లైన్ సమస్యను పరిష్కరించాలన్నారు. వివిధ గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ, వివిధ రకాల పోరంబోకు భూములకు పట్టాలివ్వాలని, రెవెన్యూ రికార్డులో సాగుదారులుగా గుర్తించి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు సాగు చేసుకోవటానికి అటవీశాఖ అభ్యంతరం లేకుండా చేయాలని, పెరికపాడు గ్రామంలో ఖాళీగా ఉన్న అన్ సర్వే భూమిని అర్హత కలిగిన పేదలకు ఇవ్వాలని కోరారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు ఆర్ అండ్ బి విస్తరణ పనులు పూర్తి చేయాలని, ఇసుక లారీల వల్ల 88 తాళ్లూరు మరియు వివిధ గ్రామాలలో పాడైన రోడ్లను బాగు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలురైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, వివిధ సంఘాల నాయకులు ఎస్.ఆంజనేయులు నాయక్, జి.మల్లేశ్వరి, డి.విమల, పి.మహేష్, హనుమంతరావు, ఎ.ఆంజనేయులు, ఆర్.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని తమ హాస్పిటల్‌లో ఆదివారంఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ మేనే జింగ్ డైరెక్టర్, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ - లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో గుండె, కిడ్నీ, లివర్, జీర్ణకోశ, కీళ్ల సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, ఎముకల సమస్యలు విష జ్వరాలు, బీపీ షుగరు, అన్ని రకాల లాప్రోస్కోపిక్ పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. వైద్య శిబిరం వద్దకు వచ్చే రోగులు గతంలో ఆరోగ్య పరీక్షలు చేయించు కున్న రిపోర్టులతో పాటు ఆరోగ్యశ్రీ, ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7386041724 నంబరును సంప్రదించాలన్నారు.

మున్సిపల్ హైస్కూల్‌లో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రముఖ వైద్యులు వివేకానంద హార్ట్-బ్రెయిన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శాఖమూరి బాజీబాబు, వసంత్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బండ్ల రామ్ చంద్ ల సహకారంతో నరసరావుపేట పట్టణం 9వ వార్డు లాల్ బహదూర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధ జలం తాగడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటి కాలుష్యం అవుతుందన్నారు. శుద్ధ జలం అందుబాటులో లేని వారు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని పిలుపునిస్తూ ముందుకు వచ్చిన దాతలకు కతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛమైన నీటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో టిడిపి పల్నాడు జిల్లా కార్యదర్శి అల్లంశెట్టి మోహనరావు, నాయకులు వాసిరెడ్డి రవి, పోక రత్తయ్య, నాదెండ్ల గాంధీ, షేక్ హర్షద్, జల సూత్రం సజన, డాక్టర్ షీర్ సాహెబ్ పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపునకు ఈఆర్‌వో కౌంటర్

ప్రజాశక్తి – మాచర్ల

ఆదివారం సెలవు రోజున విద్యుత్తు బిల్లులు కట్టించుకునేందుకు ఈఆర్‌వో కౌంటర్ ఓపెన్ చేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ప్రస్తుత బిల్లులు, పాంబకాయిలు చెల్లించి విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, NARASAROPET
Dispute No 05/2023

Between:
M/s. MAITREYA CHIT FUND Pvt. Ltd., Rep. by its Director Nagabhyru Srinivasa Rao. .... Disputant
Vs
Jalleda Rajasekhar & Others ...Opponents
To,
1) Jalleda Rajasekhar, S/o. Veera Swamy, D.No.4-139/1, 2 lane, Pandaripuram, Chilakaluripet(Po & M), Palnadu (Dt).
2) Kancharla Veera Raghavulu, S/o. Siva Rao, D.No.1-1102, 3º lane, NTR Colony, rd Chilakaluripet, Palnadu Dt.
4)Boddu Srinivasa Rao, S/o. Lakshmaiah, D. No. 11-5-36/1/B, Raghuram Nagar, Prasanthi School Road, 1 ward, Sattenapalli (Po & M), Palnadu Dt.
5) Jalleda Lakshmi Prasad, S/o. Veera Swamy, D.No. 5-32, BC Colony, Darsi Village, Martur Mandalam, Bapatla Dt.

పై నెంబర్ గల Dispute లో 1,2,4 మరియు 5 వరకు వారు ప్రతివాదులు అయియున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము పై నెంబర్ గల దావా లో శ్రీ కోర్ట్ వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపుర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ దావా ది. 02.08.2025 వ తేదీన వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, పై నెంబర్ గల దావాలో మీకు గల ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.
వాయిదా ది. 02-08-2025

ఇట్లు
DIRECTOR M/s. MAITREYA CHIT FUND Pvt. Ltd. CHILAKALURIPET.

IN THE COURT OF THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, NARASAROPET
Dispute No. 04/2023

Between:
M/s. Sri Kalpataruvu Chits India Pvt. Ltd, Chilakaluripet Rep. by its Foreman Gundala Venkateswara Rao .....Disputant
Vs
Bollapalli Babu Prasad & Others .....Opponents
To,
4) Gogulamudi. Johar, S/o. Jaya Rao, Hindu, D.No. 18-1-126, Ragannapalem, Chilakaluripet, Guntur(Dt).
5) Kota. Srinivasa Kumar, S/o. Veerabhadra Rao, Hindu, D.No. 6-11-124, Near Kalyani Hotel, Chilakaluripet, Guntur(Dt).

పై నెంబర్ గల Dispute లో 4 మరియు 5 వారు ప్రతివాదులు అయియున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము పై నెంబర్ గల దావా లో శ్రీ కోర్ట్ వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపుర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ దావా ది. 02.08.2025 వ తేదీన వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, పై నెంబర్ గల దావాలో మీకు గల ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.
వాయిదా ది. 02-08-2025

ఇట్లు
FOREMAN/MANAGER
M/s. SRI KALAPATARUVU CHITS INDIA Pvt. Ltd., CHILAKALURIPET.

IN THE COURT OF THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, NARASAROPET
Dispute No. 128/2021

Between:
M/s. Sri Kalpataruvu Chits India Pvt. Ltd, Chilakaluripet, Rep. by its Foreman Gundala Venkateswara Rao ....Disputant
Vs
Seelam Raja Ratnam & another.
...Opponents
To,
Opponent-2) Anne Taraka Ramesh, S/o. Sambasiva rao, D.No. 2-14-143/D, 1 lane, syamala Nagar, Guntur Dt.

పై నెంబర్ Dispute లో మీరు 2వ ప్రతివాది అయియున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము పై నెంబర్ గల దావా లో శ్రీ కోర్ట్ వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపుర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ దావా ది. 02.08.2025 వ తేదీన వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, పై నెంబర్ గల దావాలో మీకు గల ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.
వాయిదా ది. 02-08-2025

FOREMAN/MANAGER
M/s. SRI KALAPATARUVU CHITS INDIA Pvt. Ltd. CHILAKALURIPET.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. NO .46/2025

BETWEEN
1. బత్తుల శ్రీనివాసరావు
2. బత్తుల వెంకటేష్ ..... PETITIONERS
మరియు
ఉప్పుతోళ్ళ ఏడుకొండలు మరియు 6 గురు ఇతరులు ..... RESPONDENTS

TO
1. ఉప్పుతోళ్ళ ఏడుకొండలు S/o. పాలంకయ్య
2. గాదె సీతా రెడ్డి S/o. సంజీవరెడ్డి
3. బత్తుల బాబు @ శ్రీనివాసరావు S/o. గోపయ్య
ALL ARE R/O. MACHERLA TOWN AND MANDAL PALNADU DISTRICT A.P.
4. దేగల సాగరబాబు S/o. మార్క్
R/O. RENTACHINTALA VILLAGE & MANDAL, PALNADU DT A.P
5. తురక శ్రీనివాసరావు S/o నాగేశ్వర రావు
6. మల్లె కాశమ్మ W/o. వెంకటేశ్వర్లు
BOTH ARE R/O. DURGI VILLAGE & MANDAL PALNADU DT A.P.
7. అఫీషియల్ రిసీవర్ జిల్లా కోర్టు ప్రాంగణం, గుంటూరు

పై నెంబర్ I.P. లో రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారు మీకు నోటీసు నివిత్తం ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియ చేయమని శ్రీ కోర్టు వారు ది.16-10-2025 కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం 10-30 ని. లకు కు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా కానీ లేదా మీ తరుపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు I.P. ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ 16-10-2025

పఠాన్ చిన మస్తాన్ BA,LLB.,
పిటిషన్స్ తరుపు న్యాయవాది, మాచర్ల
సెల్ నెం. 98660 82828

అమెరికాలో ముప్పాళ్లకు చెందిన బాలుడు మృతి

ప్రజాశక్తి-ఈపూరు

యత్విక్ సాయి (ఫైల్ ఫొటో)

అమెరికాలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈపూరు మండలం ఎ ముప్పాళ్ళకు చెందిన తుర్లపాటి యత్విక్ సాయి (9) మృతి చెందాడు. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన తుర్లపాటి శ్రీనివాసరావు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. రోజు దినచర్యలో భాగంగా వాకింగ్‌కి వెళ్తున్న తండ్రి శ్రీనివాసరావు తో పాటు చిన్న కుమారుడు యత్విక్ సాయి సైక్లింగ్ చేస్తుండగా ట్రక్కు ఢీకొని కొద్ది దూరం ఈడ్చుకెల్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మనవడు మృతితో గ్రామంలో ఉన్న నాయనమ్మ విజయ కన్నీరు మున్నీరయ్యారు.

తుమ్మకోటలో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి – రెంటచింతల

మండలంలోని తుమ్మకోట గ్రామానికి చెందిన మహిళ సభా వత్తు సక్కుబాయి (40) ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన శ క్రవారం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ సిహెచ్. నాగార్జున తెలిపిన వివరాల మేరకు సభావత్తు సక్కుబాయి, ఆమె భర్త రాజు 20 సంవత్సరాల కిందట విడి పోయారు. కడుపునొప్పికి సంబంధించి సక్కు బాయి కొద్దిరోజుల కిందట శస్త్రచికిత్స చేయించుకుంది. అయినా నొప్పి తగ్గకపోవ డంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందింది కుమారుడు బ్రహ్మానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

IN THE COURT OF THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, NARASAROPET
Dispute No;10/2023

Between:
M/s. Sri Kalpataruvu Chits India Pvt. Ltd, Chilakaluripet Rep. by its Foreman Gundala Venkateswara Rao ....Disputant
Vs
Eda Venkata Subba Reddy & Others ....Opponents
To,
1)Eda Venkata Subba Reddy, S/o Seeta Rami Reddy, Hindu, aged about 35 years, W/as. Physics Lectur in Narayana College, Palakaluru, Near Petrol Bunk, Guntur,
3) Devarapalli Venkata Laksmi, W/o. Murali Krishna Reddy, R/o. Near Pothuraju Swamy Temple, Purushothama Patnam, Chilakaluripet (Po & M), Palnadu District
4) Matti Venkat Rao, S/o. Bala Kotaiah, Hindu, Aged about 35 years, Workig in Matrix IIT Acadamy, Vidya Nagar, 1" lane, Guntur, Opponent
5) Eda Seetha Rami Reddy, S/o. Venkata Subba Reddy, Hindu, aged about 63 years, D.No.5-59, Nuthalapadu (Post), Parchuru Mandalam, Bapatla District..

పై నెంబర్ Dispute లో మీరు 1, 3, 4 మరియు 5 వ ప్రతివాదులుగ అయియున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము పై నెంబర్ గల దావా లో శ్రీ కోర్ట్ వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపుర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారు ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబర్ దావా ది. 02.08.2025 వ తేదీన వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, పై నెంబర్ గల దావాలో మీకు గల ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

ఇట్లు
FOREMAN/MANAGER
M/s. SRI KALAPATARUVU CHITS INDIA Pvt. Ltd., CHILAKALURIPET.

ప్రకటన
మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. 54/2024 ఓ.యస్. 106/2020

బిట్వీన్ :
తడికమళ్ళ రామారావు .... డిహెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీ రామారావు ... జెడిఆర్
టు :
కొనకండ్ల కాశీ రామారావు @ కొనకండ్ల మల్లేశ్వరరావు, తండ్రి : పూర్ణచంద్రరావు, చిరునామా : డోర్ నెం. 15-71, పాత వికాస్‌స్కూల్ దగ్గర, నేతాజీనగర్, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబర్ ఎగ్జిక్యూటివ్ పిటీషన్‌ను డిహెచ్‌ఆర్ ప్రామిసరీ నోటు దావా డిక్రీ అమలు నిమిత్తం మీపై దాఖలు చేయగా సదరు పిటీషనులో పై కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపించినసూ మీరు తీసుకొని వుండలేదు. కావున పైన తెలిపిన ఇ.పి.లో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది.30-7-2025వ తేదీన వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి అనుమతితో)

షేక్ ఈసా ప్రేమ్
అడ్వకేట్, పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.

మినీ వాటర్ ట్యాంకుకు మరమ్మత్తులు

ప్రజాశక్తి – మాచర్ల

కొద్దిరోజులుగా పట్టణంలోని 13వ వార్డు మినీ వాటర్ ట్యాంకు పనిచేయకపోవడంతో వార్డు లోని ఆ ప్రాంత ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు మాజీ కౌన్సిలర్ ఎం. వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

IN THE COURT OF THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS, NARASAROPET
Dispute No. 07/2023

Between:
M/s. Sri Kalpataruvu Chits India Pvt. Ltd, Chilakaluripet Rep. by its Foreman Gundala Venkateswara Rao ....Disputant
Vs
Raghuram Raw & Boiled Rice mill & Others ....Opponents
To,
4) Gonaguntla. Anjaiah, S/o. Govindarajulu, Hindu, aged about 50 years, Business, D.No-3-28-18/98, 1th lane, Rajendra Nagar, Guntur.

పై నెంబర్ Dispute లో 4 వ ప్రతివాదుగా అయియున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము పై నెంబర్ గల దావా లో శ్రీ కోర్ట్ వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు బుద్ధిపుర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారు ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ దావా ది. 02.08.2025 వ తేదీన వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, పై నెంబర్ గల దావాలో మీకు గల ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.
వాయిదా ది. 02-08-2025

ఇట్లు
FOREMAN/MANAGER
M/s. SRI KALAPATARUVU CHITS INDIA Pvt. Ltd. CHILAKALURIPET.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
O.S.NO.1301/2022
Hearing Date:-29,07,2025

BETWEEN:
Plaintiff :- Bank of Baroda, Arundelpet 4th line, Guntur, Rep. By Its Chief Manager
AND
Defendants: The 1st Defendant is KKN Exims Rep by its Prop. Mahaboob Khan, S/o Karimulla, aged 41 years R/o. D.No. 20-13-69, Sangadigunta, Guntur-522003

సదరు పత్రిక ప్రకటన మూలముగా తెలియపరచునది సదరు క్రింది ఉదహరించిన ప్రతివాది ఎన్ని పర్యాయములు, సదరు పైన ఉదహరించిన చిరునామాకు దావాసమనులు శ్రీ కోర్టు వారి ద్వారా పంపించినను, మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించినను అమలు కాకపోవుట మూలముగా శ్రీ కోర్టు వారు సమనులు అమలు నిమిత్తము Substituted service క్రింద ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు గాన ఈ పత్రిక ప్రకటన ఇవ్వడమైనది ఈ ప్రకటన చూసి శ్రీ కోర్టు వారి యెదుట ది.29.07.2025వ తేదీన హాజరు కావలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

From:- IIIRD ADDL. JUNIOR CIVIL JUDGE GUNTUR

To.
1) కెకెఎన్ ఎక్సిం‌ఎన్, ప్రొపరైటర్ మెహబూబ్ ఖాన్,
S/o. కరిముల్లా, డోర్ నెంబర్. 20-13-69,
సంగడిగుంట, గుంటూరు-522003.

ప్రకటన

గుంటూరుజిల్లా, మంగళగిరి పట్టణం, డోర్ నెం.6-188 నివాసి అయిన అంకం శరాబందిరాజు గారి కుమారుడు అంకం రాజేష్ కుమార్ గారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియ జేయుమనది ఏమనగా

నా క్లయింటు అంకం రాజేష్ కుమార్ గారికి లేట్ షేక్ దాదా గారి భార్య షేక్ రజియా బేగం, వీరి కుమార్తె షేక్ షబీన మరియు షేక్ మహబూబ్ సుభాని గారు ది.26-12-2024వ తెదీన SRO మంగళగిరి వారి వద్ద దస్తావేజు నెంబర్ 18560/ 2024 ద్వారా, మరియు షేక్ నిజాముద్దీన్ గారి కుమారుడు షేక్ నరబుద్దీన్ గారు ది.10-07-2025 తెదీన SRO మంగళగిరి వారి వద్ద దస్తావేజు నెంబర్ 17945/ 2025 ద్వారా,విక్రయించడం జరిగినది. సదరు ఆస్థులు సర్వే నెంబర్లు 278-1లో చ.గ. 32-75, చ.గ.32-75కలవు. నా క్లయింటు సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. సదరు డోర్ నెం.1-1194 & డోర్ నెం.1-1194/1 నందున్న ఇంటి పన్ను పేరు మార్చుకొరకు అప్లై చేసుకొనుటకుగాను శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి అర్జీ దాఖలు చేసియున్నారు.సదరు స్థలమునకు గల పాత ఇంటిపన్ను నెంబరు 1023006791 & 1023015173 గా కలదు. ప్రస్తుతం పన్నులో ఉన్న షేక్ మస్తాన్, షేక్ దాదా గార్ల పేరు తీసివేసి కొత్తగా నా క్లయింట్స్ వారియొక్క ఇంటివన్ను పేరు మార్చుకొనుటకుగాను కార్పొరేషన్ వారు SK.మస్తాన్ గారికి అస్తి సంక్రమించిన దస్తావేజు మరియు డెత్ ఫ్యామిలి మెంబర్ సర్టిఫికేట్ ఇవ్వవలసినదిగా కోరియున్నారు. నా క్లయింట్స్ అంకం రాజేష్ కుమార్ వార్ల స్వాధీన పరచుకునిసమస్త హక్కులతో అనుభవించుచున్న గుంటూరు డి. మంగళగిరి పట్టణం, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ ఏరియా, మంగళగిరి సబ్ డివిజన్ యిలాకా, మంగళగిరి రెవిన్యూ గ్రామం తాలూకా 278-1,278-1 చ.గ.32.75 & 32.75.0 రేకుల షెడ్ ఈ అస్థి గురించి ఎవరికైనా ఏ విధమైన క్లెయిము గాని, అభ్యంతరములు వగైరాలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా శ్రీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారికి గాని, మరియు ఈ క్రింది అడ్రస్సుకు లిఖిత పూర్వకంగా తెలియజేయ వల్సిందిగా కోరటమైనది. గడువులోపల ఎటువంటి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు అస్తి నిష్పేచి అస్తిగా భావించి నా క్లయింట్సు యొక్క పేర్లను మున్సిపల్ స్పిపల్ కార్పొరేషన్ ఇంటిపన్ను రికార్డులో నమోదు చేయబడును. అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షేక్ సమీర్, న్యాయవాది,
మంగళగిరి, గుంటూరుజిల్లా,
సెల్ : 97054 08810.

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date : 25-07-2025**

E-Procurement Notice

I. 1. Number of Works : 3 **2. Estimate Contract Value : Rs. 1197417/-**
3. Name of Work :- Supply and delivery of Tree guards, stacking materials et, Supply of JCB on hire basis and Repair of 100 HP submersible motor in Chilakaluripet Municpality under General Funds.
4. Bid Document Download Start Date : 26-07-2025 11.00 AM
5. Bid Document Download End Date : 29-07-2025 4.00 PM
6. Bid Submission Closing Date : 29-07-2025 4.30 PM
7. Name and address of the office : Sri. P.Srihari Babu, Commissioner
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in
స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ చిలకలూరిపేట
Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక గ్రీవెన్స్
38 అర్జీలను స్వీకరించిన కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కలెక్టరేట్‌లో ప్రతి నెల 4వ శనివారం నిర్వహిస్తున్న ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక స్పందన కార్యక్రమం ఆయా వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక స్పందనలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా రెవిన్యూఅధికారి ఏకామురళి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కొమెర అంకారావు

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఈపూరు

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు (జాజి) అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మడ అడవుల పరిరక్షణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. కొమెర అంకారావు మాట్లాడుతూ అడవులను మనం పరిరక్షిస్తే అవి మనకు మేలు చేస్తాయని అన్నారు.వర్షాలు అధికంగా కురవాలన్న, పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలన్న అడవులను, చెట్లను రక్షించు కోవాలన్నారు. విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించే పనులు చేయకూడదని సూచించారు.చెట్లను పెంచడం ద్వారా పొందే ప్రయోజనాలను వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఎ శ్రీనివాసరావు,ఈపూరు సొసైటీ డైరెక్టర్ అయినాల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 18.40 కోట్లతో పల్లెలకు త్రీఫేజ్ వెలుగులు
ఏపీ సిపిడిసిఎల్ ఈఈ సింగయ్య

ప్రజాశక్తి - రెంటచింతల

పల్లెలకు నిరంతరం త్రీఫేస్ విద్యుత్ సరఫరా దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందులో భాగంగా ఆర్డీఎస్ఎస్ (రీవ్యాపిడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) పథకం కింద రూ.18 కోట్ల 40లక్షలు, నియోజకవర్గానికి ఒక విద్యుత్ సబ్ స్టేషన్ చొప్పున గురజాల, మాచర్ల,సత్తెనపల్లి, పెదకూరపాడు నాలుగు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు రూ. 16 కోట్లు మంజూరు అయ్యాయని ఏపీ సిపిడిసిఎల్ ఈఈ నూతలపాటి సింగయ్య తెలిపారు. శనివారం పాల్వాయి గ్రామంలో రూ.2కోట్ల 60లక్షలతో జరుగుతున్న ఆర్డిఎస్ఎస్ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో ఓబులేసుపల్లెలో నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటుకు రూ.4కోట్లు కేటాయించామన్నారు. అధిక లోడు లైన్లను రెండుగా విభజిస్తున్నామని అందులో లోవోల్టేజ్ సమస్య ఉండదన్నారు. తన పరిధిలోనే 11 మండలాల్లో విద్యుత్తు బకాయిలు రూ. 53 కోట్ల నాలుగు లక్షల దాకా ఉన్నాయని వెంటనే గృహ వినియోగదారులు చెల్లించాలన్నారు పాల్వాయి గ్రామంలో రూ.80 లక్షలతో ఆర్డీఎస్ఎస్ పనులు ఒక భాగం మాత్రమే పూర్తిఅయ్యాయని మరో రూ.1.80 కోట్ల పనులు పూర్తి కావలసి ఉందన్నారు. ఆయన వెంట ఏఈ మస్తాన్ వలి, సిబ్బంది ఉన్నారు.

జోరుగా అనధికార వడ్డీ వ్యాపారం
బాధితుల్లో రైతులు, మున్సిపల్ పారిశుధ్య, భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలో, మండల, నియోజకవర్గ స్థాయిలో అనధికార వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రజల అవసరాలకు ఆసరా వేసుకొని కొందరు వ్యాపారులు అధిక వడ్డీలతో ప్రజలను నడ్డి విరుస్తున్నారు. ప్రదానంగా చిరు వ్యాపారుల, ప్రయివేటు ఉద్యోగులు ఒప్పంద కార్మికులనే లక్ష్యంగా ఈ వడ్డీల దందా సాగుతోంది. పలుహోటళ్లకు, కిరాణా దుకాణాలు కూరగాయల మార్కెట్ టిఫిన్స్, పుట్ పాత్‌పై వ్యాపారం చేస్తున్న వారికి అప్పులు ఇస్తున్నారు. వడ్డీలకు డబ్బులు తీసుకునే వారి జాబితాలో కొత్తగా భవన నిర్మాణ కార్మికులు ఇటీవల రైతులు కూడా చేరారు. పోలీసులు పెద్దగా దృష్టి సారించక పోవడంతో వడ్డీ వ్యాపారుల లావాదేవీలు పెచ్చుమీరాయి. వారం, 15రోజులకు రూ.5నుంచి రూ.10వరకు వసూలు చేస్తున్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు డబ్బులు ఉంటే వడ్డీ వ్యాపారాన్ని మొదలు పెట్టేస్తున్నారు. ఎక్కువగా వ్యాపారవేత్తలతో పాటు రాజకీయ నాయకుల ప్రమేయం ఉండడటం గమనార్హం. బినామీ పేర్లతో వ్యాపారాలు గుట్టుగా సాగిస్తున్నారు. చెక్, ప్రామిసరీ నోట్, తెల్లపేపర్ల మీద సంతకాలు తీసుకుంటూ అడిగిన కాడికి స్తోమతను బట్టి అప్పులు ఇచ్చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఒప్పంద ఉద్యోగుల ఎటిఎం కార్డులను సైతం తనఖా పెట్టుకొని అప్పులు ఇస్తున్న పరిస్థితులున్నాయి. పిల్లల చదువుల కోసం, ఖరీఫ్ పంటలో నష్టాలు వచ్చిన రైతులు వున్నారు. ఖరీఫ్ ప్రారంభం కావడం, పోయిన సంవత్సరం పంటలు అమ్మక పోవటంతో, ప్రభుత్వం ఆదుకోకపోవటం, బ్యాంక్‌రుణాలు ఇవ్వక పోవటంతో రైతులు పెటుబడుల కోసం అల్లాడిపోతున్నారు. దీంతో వారికి ఇతర దారి లేక వడ్డీ వ్యాపారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మండలంలో చిన్నవి, పెద్దని కలిపి అనుమతులు పొందని 200లకు పైగా ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయి. వీరంతా రూ.100కు రూ. 3 నుంచి రూ.5 వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితుల చెబుతున్నారు. మరికొందరు రైతుల భూముల పత్రాలను తాకట్టు పెట్టుకుంటున్నారు. ఖాళీ బాండ్‌పేపర్ల మీద సంతకాలు తీసుకుంటున్నారు. రైతులతో పాటు వారి కుటుంబసభ్యుల సంతకాలూ చేయించుకుని డబ్బులిస్తున్నారు. అనుమతి లేకుండా ఆఫీసులను ఏర్పాటు చేసుకుని దర్జాగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అప్పు ఇచ్చే సమయంలో నెలవడ్డీని తగ్గించుకుని మిగతా డబ్బులు ఇస్తున్నారు. ఏ మాత్రం ఆలస్యమైనా ఇచ్చిన డబ్బుకు మళ్లీ వడ్డీ వసూలు చేస్తున్నారు. ఈ వ్యాపారం కొందరికి ఉపాధిగా మారుతోంది. ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ఎటువంటి ఖర్చు లేకుండా యథేచ్ఛగా ఈ దందాను సాగిస్తున్నారు. కొందరు వ్యాపారులు గ్రూపుగా ఏర్పడి రూ. 10 లక్షల వరకు అనుమతులు లేకుండానే వ్యాపారం చేస్తున్నారు. బంగారాన్ని తాకట్టు పెట్టుకుని మరీ తక్కువ సొమ్మును అప్పుగా ఇస్తున్నారు. చిన్న వ్యాపారులనే లక్ష్యంగా వడ్డీ వ్యాపారం సాగుస్తున్నారు. చిన్న హోటళ్లు, కిరాణదుకాణాలు, కూరగాయల మార్కెట్లోని వారికి అరటికాయలు ఇతర పండ్లు అమ్ముకునే వారికి అప్పులు ఇస్తూ దందా సాగిస్తున్నారు. వ్యాపారుల పల్ల ఎంతో మంది ఆమాయకులు అబ్బందు రూ.10వేలు తీసుకుంటే ముందే వెయ్యి రూపాయలు తగ్గించి రూ.9వేలను ఇస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వడ్డీవ్యాపారుల ఆ గడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తరచూ పట్టుపడుతున్నా నిషేధిత గుక్కా, గంజాయివ్యాపారం స్థాయిలోనే వడ్డీ వ్యాపారుసాగుతోంది. కూరగాయల మార్కెటు, తోపుడుబండ్లు, చిన్న వ్యాపారులపై అధికారులు నిఘా పెడితే వడ్డీ వ్యాపారం ఏమాత్రం సాగుతుందో తెలుసుకోవచ్చు. వడ్డీ వ్యాపారాన్ని కట్టడి చేస్తే పేద ప్రజలపై అదనపు భారం తగ్గటమే కాక ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది.

జగన్ చిల్లర, శవ రాజకీయాలు మానాలి : మంత్రి సవిత

ప్రజాశక్తి - వినుకొండ

ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అసత్య దుష్ప్రచారాలతో చేస్తున్న చిల్లర, శవ రాజకీయాలు మానుకోవా లని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవితా హెచ్చరించారు. నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ తనకున్న సాక్షి మీడియాలో జగన్మోహన్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేయిస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వసతి గృహాల్లో పిల్లలు పడుతున్న నరకం మీకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో లైట్లు, స్విచ్లు కూడా వేయించిన పాపాన పోలేదని, వసతి గహాల్లో పిల్లలకు కావలసిన సౌకర్యాలు అందక నరకం అనుభవించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇవ్వని డైట్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు కూటమి ప్రభుత్వం వచ్చాక మేము ఇచ్చామని వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హాస్టల్లో మరమ్మతులు లేక విద్యార్థులు అంధకారంలో ఉన్నారని, అటువంటి హాస్టళ్లన్ని మరమ్మత్తులు చేసుకుంటూ సౌకర్యాలు అందిస్తూ వస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, నాసిరకం మద్యం పాలసీతో వేలకోట్ల దోచుకుని 32 వేల మంది మతికి కారణమైన జగన్ రెడ్డి జైలు బాట పట్టక తప్పదని అన్నారు. ఏడాది కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు, అభివద్ధిని చూసి జగన్ రెడ్డికి, వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. రానున్న ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని చూసి జగన్ రాజకీయాలు వదిలి పారిపోవటం ఖాయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శంగా పి-4 ద్వారా వినకొండ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, తల్లిదండ్రులు లేని 100 పేద కుటుంబాలను తాను దత్తత తీసుకుంటున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పది పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారు ఆర్థిక ప్రగతి సాధించేందుకు సహకారం అందించాలని కోరారు.

మారిన పరిస్థితులకు రోడ్లు నిలువెత్తు నిదర్శనం

శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా, ఏడాది కూటమి పాలనలో మారిన పరిస్థితులకు రహదారులే నిలువెత్తు నిదర్శన మని మంత్రి సవిత, చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు అన్నారు. రోడ్ల నుంచి సూపర్‌సిక్స్ వరకు అధికారంలోకి వస్తే ఏం చేస్తామని చెప్పామో చేసి చూపిన ప్రభుత్వం తమదని గర్వంగా చెప్పగలమని తెలిపారు. వినుకొండ మండలంలో కొత్తగా నిర్మించిన రోడ్లను మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు శనివారం ప్రారంభించారు. నరగాయపాలెం నుంచి వెంకుపాలెం వరకు రూ.4 కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారు రోడ్డు, తిమ్మాయపాలెం నుంచి దొండపాడు వరకు రూ.6 కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారురోడ్డు ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వంలో రూ.861 కోట్లతో 20 వేల కిలో మీటర్ల కుపైగా రోడ్లకు మరమ్మతులు చేశామన్నారు. వినుకొండలో బాలికల బీసీ గురుకుల పాఠశాల లేదని, బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు. నూజండ్ల మండలంలోని బీసీలకు భవనం నిర్మించి, వినుకొండ బీసీ బాలుర రెసిడెన్షియల్‌కు నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని, బొల్లాపల్లిలో బీసీ వసతి గృహం లేకపోతే అడిగిన వెంటనే కేటాయించారని, అందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. తొలుత వినుకొండ వచ్చిన మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు స్వాగతం పలికారు.

మోడల్ స్కూల్‌లో ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సిరిచందన అధ్వర్యం లో శనివారం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాలికలు రక్తహీనత నివారణకు ప్రభుత్వం వారు ఇచ్చే ఐరన్ బిళ్ళలు వాడాలన్నారు. రుతు క్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆశవర్కర్లు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటారని తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సిరిచందన

విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 5న ధర్నాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడం... నిరు పేదలను ఇబ్బందులను గురి చేయడమేనని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక చిలకలూరిపేట కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా బిగిస్తున్న మీటర్ ఖరీదు రూ.10 నుంచి రూ.17వేల వరకు లోడును బట్టి వ్యత్యా సంతో వసూలు చేస్తారన్నారు. 15,488 కోట్లు సర్దు బాటు చార్జీలు పేరుతో ప్రజలపై భారం వేశారన్నారనీ, వాటిని వెంటనే రద్దు చేయాలని అన్నారు. వినియోగదారులకు పగటి పూట ఒక రేటు, రాత్రి పూట మరో రేటు విధిస్తారన్నా రు. ఈ మీటర్ ఖరీదు మొత్తాన్ని 93 నెలల్లో నెల వారీగా బిల్లులో కలిపి వసూలు చేస్తారని చెప్పారు. దారుణంగా సెల్ఫోన్ రీఛార్జ్ మాదిరి కరెంటు కూడా రీఛార్జి చేసు కోవాలనీ, పొరపాటున రీఛార్జ్ అయిపోయినా, మర్చిపోయినా విద్యుత్ వెంటనే ఆగిపోతుందన్నారు. పేదలు నిరుపేదలు నిత్య కూలీలు స్మార్ట్ ఫోన్ లేనివారు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కాబట్టి ఈ స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లే ఉంచాలన్నారు. ఇటువంటి పలు విషయాలను చర్చించేందుకు ఆగస్టు మూడో తారీఖున ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేశామనీ, ఈ సదస్సుకు విని యోగదారులందరూ వారికి అధికంగా వచ్చిన బిల్లులు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 5వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు ప్రధాన కేంద్రాలు, సచివాలయాల వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

పత్తి పంట బీమా గడువు పొడిగింపు
పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆర్‌డబ్ల్యూబీసిఐఎస్ పత్తి పంట బీమాకు చివరి తేదీ ఈ నెల 15తో ముగిసింది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పత్తి సాగు చేస్తున్న నేపథ్యంలో బీమా తేదీ ఈ నెల చివరి వరకు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం. జగ్గారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి పంటపై అమలవుతున్న పునర్వస్తరించబడిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్డబ్ల్యుబిసి ఐఎస్)లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రుణం తీసుకున్న రైతులకు బ్యాంకుల ద్వారా బీమాలో నమోదు చేయబడతారన్నారు. రుణాలు తీసుకోని రైతులు మీ సేవ కేంద్రాలు, ఇన్సూ రెన్స్ ఏజెంట్లు లేదా క్రాప్ ఇన్సూరెన్స్ యాప్ ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సచివాలయాలలో ఉన్న వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏలను సంప్రదించవచ్చని తెలిపారు.

ముసురు వాన - చిత్తడిచిత్తడిగా కాలనీలు

ప్రజాశక్తి - తాడేపల్లి

నాలుగు రోజుల నుండి కురుస్తున్న నానుడి వర్షాలు వల్ల తాడేపల్లి పట్టణంలోని పలు కాలనీలు, రోడ్లు చిత్తడి చిత్తడిగా మారిపోయాయి. ప్రజలు ఇళ్లలో నుండి బయటికి రావటానికి వీలు లేకుండా కాలనీలు నీట మునిగాయి. బోటు యార్డు దగ్గర అయితే పేదల ఇళ్లల్లో కి నీరు చేరాయి. సుందరయ్య నగర్ లోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ళ ముందు నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా తాడేపల్లి పట్టణంలోని 11వ వార్డు, 12 అవార్డు, 13వ వార్డు, ఇస్లాంపేట,రామయ్య కాలనీ, శివ దుర్గాపురం,సుందరయ్య ప్రెస్ కాలనీ, ప్రాంతాల ప్రజానీకం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన రోడ్లన్నీ దెబ్బతిని పోయాయని వాపోతున్నారు. ముఖ్యమంత్రి నివాసముంటున్న ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న ఈ ప్రాంత వాసులకు నేటికీ మట్టి రోడ్ల మాకు గతి అయ్యాయని వాపోతున్నారు. ఎంటిఎంసి మున్సిపల్ కమిషనర్ మంత్రివర్యులు నారా లోకేష్ జోక్యం చేసుకొని మొత్తం కొండ ప్రాంతంలోని నివసిస్తున్న పేద ప్రజలకు రోడ్లను

నీటిమయమైన రోడ్లు, చిత్తడిగా మారిన కాలనీలు

వెంటనే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి - సిపిఎం

నాలుగు రోజుల నుండి నానుడు వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న పేదల నివసిస్తున్న వివిధ పేటలలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు వేముల దుర్గారావు అధికారులను కోరారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు లు వచ్చే అవకాశం ఉన్నందున ఇళ్ళ ముందు నీరు నిలబడకుండా చూడాలని డిమాండ్ చేశారు. వైద్య బృందాలను ఆ ప్రాంతానికి పంపి విష జ్వరాలు ప్రబలకుండా మందులు పంపిణీ చేయాలని కోరారు. వర్షపు నీరు ఎక్కువగా నిలబడిన ప్రాంతాల్లో మోటార్ల ద్వారా నీటిని తోడించాలని కోరారు.

బంగారు కుటుంబాల అభివృద్ధికి కాంట్రాక్టర్లు ముందుకు రావాలి

ప్రజాశక్తి - గుంటూరు

మాట్లాడుతున్న కమిషనర్

గుంటూరు నగరంలోని బంగారు కుటుంబాలను మార్గదర్శకుల ద్వారా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి4పై శనివారం కాంట్రాక్టర్లతో జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్‌తో కలిసి మేయర్ పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ జిల్లాలో తూర్పు నియోజకవర్గంలోనే ఎక్కువగా పేద కుటుంబాలు ఉన్నాయన్నారు. నగరంలో 75 వేల పేద కుటుంబాలు ఉంటె వాటిలో 25 వేల పేద కుటుంబాలు ఒక్క తూర్పు నియోజక వర్గంలోనే ఉన్నాయని, సదరు కుటుంబాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాంట్రాక్టర్లు పేద కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న మొదటి పది శాతం మంది (మార్గదర్శులు) అట్టడుగున ఉన్న 20 శాతం (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకొని సహకారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో భాగస్వాములు అయ్యేందుకు ప్రతి ఒక్కర్నీ ఆహ్వానిస్తున్నామని, కాంట్రాక్టర్లు ముదుకు రావాలని కోరారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో పరిశ్రమలది కీలకపాత్ర

ప్రజాశక్తి - పెదకాకాని

దేశ ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు కీలకమని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ గుంటూరు జోనల్ మేనేజర్ డాక్టర్ ఎం.ఎల్. నరసింహారావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహిస్తున్న ఈ సంస్థ పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చేసి పరిశ్రమలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి నూతన పరిశ్రమలకు పెద్దపీట వేయడమే తమ ధ్యేయమని ఆయన తెలిపారు. నూతన పారిశ్రామిక వేత్తలు తాము నిర్వహించే పరిశ్రమల వివరాలను పూర్తి సమాచారంతో జోనల్ కార్యాలయంలో అధికారులను సంప్రదిస్తే నూతనంగా ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక కేంద్రాలలో వారికి స్థలం కేటాయించడం జరుగుతుందని, ఎక్కువ పరిశ్రమలు అభివృద్ధి చేసి దేశ స్థూల సూక్ష్మ ఆదాయాలను పెంచాలని ఆయన కోరారు. పరిశ్రమలు పెట్టడానికి స్థలం కోరేవారు సంబంధిత పత్రాలతో కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లకు ఆహ్వానం

ప్రజాశక్తి - గుంటూరు

స్వచ్ఛ గుంటూరు లక్ష్యంగా మిషన్‌గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, వివిధ సంస్థల నుండి డిజైన్లను ఆహ్వానిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన డిజైన్‌కు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందిస్తామన్నారు. నగరంలో పర్యావరణ పరిరక్షణ కోసం పారిశుధ్యం మెరుగుదలకు అనేక కార్యక్రమాలు చేపడుతు న్నామని, ఈ సీజన్‌లో దశలవారీగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అందులో భాగంగా చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్‌తో కూడిన లోగో కోసం డిజైన్‌లు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు తాము రూపొందించిన లోగో డిజైన్‌ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 15వ తేదీలోపు జిఎంసి వాట్స్‌అప్ నెంబర్ (9849908391)గానీ, జిఎంసి మెయిల్ ఐడి gmc.guntur@cdma.gov.inకి పంపవచ్చని తెలిపారు.

బార్, వైన్ షాపులపై.. ఎక్సైజ్ శాఖ 'నిఘానేత్రం'..!

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన బార్ వైన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన మంగళగిరి ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నూతన ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకటించింది. అందులో భాగంగా శనివారం మంగళగిరిలోని వైన్ షాపులు బార్లు యజమానులతో సమావేశం నిర్వహించామన్నారు. వారందరికీ ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు వ్యాపారాలు నిర్వహించుకోమని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపామన్నారు.

ఎక్సైజ్ నిఘానేత్రం..

టెక్నాలజీ సాయంతో ఎక్సైజ్ ఐ యాప్ నిఘానేత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉదయం రాత్రి అన్ని బార్ వైన్ షాపులను మానిటరింగ్ చేస్తామని తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రతిరోజు ఉదయం పది, రాత్రి 10 గంటల తర్వాత ఎక్సైజ్ సిబ్బంది సంబంధిత బార్ వైన్ షాపుల వద్దకు వెళ్లి ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా ఫోటోలు తీసి మానిటరింగ్ చేస్తామన్నారు. ఎక్సైజ్ సిబ్బంది షాపులకు వెళ్లిన తర్వాత ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా అధికారులకు సమాచారం వెళుతుందన్నారు. తద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం వెళ్లి జీరో ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అవుతాయని తెలిపారు. మద్యం అమ్మకాలలో ఎటువంటి అవతవకలు జరగ కూడదని ఈ యాప్ ప్రవేశపెట్ట పడిందని ఆయన అన్నారు.

గుంటూరు పల్నాడు నాటు సారా రహిత జిల్లాలు..!

ప్రభుత్వ రెవెన్యూ ఆదాయం తగ్గకుండా ప్రభుత్వం నవోదయం 2.0 అనే ప్రోగ్రామ్ ద్వారా రెండు జిల్లాలలోని అన్ని పట్టణ మండల జిల్లా కేంద్రాలలో అవేర్నెస్ ప్రోగ్రాం చేస్తున్నామన్నారు. గుంటూరు పల్నాడు జిల్లాలను నాటు సారా రహిత జిల్లాలుగా గత జూన్ 16న ప్రకటించడం జరిగిందన్నారు. ఆ మేరకు మార్పు చేసేందుకు కృషి చేస్తున్నామ న్నారు. గత ఏడాది అక్టోబర్ నుండి లాటరీల ద్వారా మద్యం షాపులు వేలం పాటలు నిర్వహించమన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసులు

అతిక్రమించిన వారిపై..

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిం చిన వారిపై నేటి వరకు 2458 కేసులు నమోదు చేసి 1451 మందిని అరెస్ట్ చేసినట్టు ఆయన తెలిపారు. 3011 లీటర్లు అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని, 1.0144 ఎండిఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని 25 వెహికల్స్ ను సీజ్ చేశామని శ్రీనివాసులు తెలిపారు. అలాగే 847 బెల్ట్ షాపులను గుర్తించి 849 మంది అరెస్ట్ చేశారు అన్నారు. 2,392 లీటర్లు అక్రమ మద్యం, 239 లీటర్లు బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నా మన్నారు కల్తీ కల్లు లేకుండా వివిధ ప్రాంతాలలో 269 కల్లు శాంపిల్స్ తీశామని ఆయన అన్నారు. 379 బార్లో శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహించా మన్నారు.

పబ్లిక్ ప్లేసుల్లో మద్యం తాగే వారిపై.

పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించే వారిపై 423 కేసులు నమోదు చేసి 433 మందిని అరెస్ట్ చేశామన్నారు. తెలంగాణ కర్ణాటక తమిళనాడు గోవా ప్రాంతాల నుండి నాన్ పెయిడ్ లిక్కర్ తీసుకొచ్చి అమ్ముతున్న 206 మందిని ఎస్టీపిఎల్ చట్టం కింద కేసు నమోదు చేసి బైండోవర్ చేశామన్నారు.

అధిక రేట్లకు మద్యం విక్రయిస్తే..

ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమించి మద్యం షాపుల్లో అధిక రేట్లకు మద్యం విక్రయిస్తే వారి షాపులు క్లోజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. తిరిగి 5 లక్షల 50 వేల రూపాయలు చెల్లిస్తే గాని షాపుకు పర్మిషన్ ఉండదని ఆయన తెలిపారు. ఏది ఏమైనా బార్ వైన్ షాప్ లో యజమానులు ప్రభుత్వ నిబంధనల మేరకే నడుచుకోవాలని సూచించారు ఈ విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు పాల్గొన్నారు.

విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్‌సిసి సిబ్బంది, విద్యార్థులు

కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

22వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఆకుల ఉదయ్ కుమార్ ఆదేశాలను సారం తెనాలిలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్థానిక చెంచుపేటలోని కోగంటి శివయ్య మునిసిపల్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్గిల్‌లో పాకిస్థాన్ సైన్యంపై భారత సైన్యం సాధించిన విజయానికి చిహ్నంగా కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించుకుంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కప్పల రాజారెడ్డి తెలిపారు. జులై 26న భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి భారతదేశం కార్గిల్ భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించినట్లు పలువురు వక్తలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండూరు శ్రీనివాసరావు, అంబరీశుడు, ఎన్‌సిసి అధికారి పరిశా సర్దార్, 22వ ఆంధ్ర బెటాలియన్ పిఐ స్టాఫ్ హవాల్దార్ అజయ్, నాయక్ సుబేదార్ బిపిన్ కుమార్ పాల్గొన్నారు.

అమరావతి శిల్ప సంపదను తెప్పించండి

విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూల స్పందన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కొత్త రాజధాని నగరం అమరావతిలో పర్యాటక, సాంస్కృతిక వారసత్వ సంపద అభివృద్ధిలో భాగంగా వివిధ దేశ విదేశాలలో ఉన్న బౌద్ధ స్మారక చిహ్నాలను, కళాఖండాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు యునైటెడ్ కింగ్డమ్ ప్రభుత్వంతో చర్చించాలని రాష్ట్ర పభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ లేఖ రాశారని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శనివారం గుంటూరులో విలేకరులకు తెలిపారు. బ్రిటిష్ వారు అమరావతి శిల్ప సంపదను, అద్భుత కళాఖండాలను, తొలుత అమరావతి నుంచి మద్రాస్ కు అక్కడ నుంచి లండన్ కు తీసుకువెళ్లారని తెలిపారు. సిఎం చంద్రబాబుకు ఇటీవల వినతిపత్రం ఇవ్వగా కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శికి, తమిళనాడు ప్రభుత్వానికి రాష్ట్ర ఉన్నతాధికారులు లేఖలు రాశారన్నారు.

ప్రాథమిక వైద్యశాల రహదారిని బాగు చేయరూ..

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు సుమారు 100 నుండి 150 మంది రోగులు వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చి చికిత్స పొందుతుంటారు. వైద్యశాలకు వెళ్లే రోడ్డు పాడైపోయి,నీటి నిల్వల తో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతి నెల 9వ తేదీన జరిగే గర్భవతుల సంరక్షణ పరీక్ష కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి గర్భిణీలు ఇక్కడికి రావడం జరుగుతుంది.వారు రావాలంటేనే ఈ కొద్దిపాటి ప్రయాణాన్ని చూసి భయపడుతున్నారు నెలలు నిండకుండానే ప్రసవ వేదన బారిన పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నెలలు నిండిన

- అధ్వాన స్థితిలో ప్రాథమిక వైద్యశాల రోడ్డు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు
- గర్భిణీలు ఆసుపత్రికి రావాలంటేనే భయపడుతున్న వైనం
- ఈ మార్గం నుండి వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బంది

గర్భిణీలు ఆసుపత్రికి చేరే లోపే ప్రసవం అయ్యే పరిస్థితి. ఈ మార్గం నుంచి పొలాలకు వెళ్లే రైతులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లడానికి తమకు సౌకర్యం కల్పించమని వేడుకుంటున్నారు.

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆసుపత్రికి వెళ్లే రోగులు

సమస్య పరిష్కారం కాకుంటే 1100 నంబర్‌కు ఫోన్ చేయండి..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ పి. అరుణ్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు mee kosam. ap. gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందనీ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైతే చరవాణికి సందేశం వస్తుందని తెలిపారు.

మాట్లాడుతున్న పూర్వ విద్యార్థి మండడి శ్రీహరి

పూర్వ విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఉత్తరఅమెరికా నార్త్ అధ్యక్షుడు మండడి శ్రీహరిని శనివారం గ్రామపెద్దలు, స్కూలు ఉపాధ్యాయులు పూలమాలతో సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యార్డు మాజీ చైర్మన్ మక్క పాటి రామచంద్రరావు నీటి సంఘం చైర్మన్ చన్నుమల్లు మోహన్‌బాబు మక్కపాటి భాస్కర్ కట్టెకోట శ్రీను, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్‌కుమార్‌కు సమాజ్ సేవా రత్న అవార్డు

ప్రజాశక్తి - కారంపూడి

ఢిల్లీ పబ్లిక్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ శనివారం మండలంలోని చిన్నగార్లపాడు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి పవన్ కుమార్‌ని సమాజ్ సేవా రత్న అవార్డుతో సత్కరించడంపై చినగార్ల పాడు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉంటూ సమాజ సేవలో ముందుండే పవన్‌కుమార్ రెడ్డికి ఈ అవార్డు రావడం అయనకు దక్కిన గర్వకారణంగా భావిస్తున్నామని గ్రామస్తులు అన్నారు. ఆయన చిన్నతనం నుంచే సేవ చేయటంలో ముందు ఉన్నారని తెలిపారు. సమాజంలో వ్యక్తి ఎదగడంతో పాటు తోటి వారికీ సాయం చేసే గుణం ఏర్పచుకోవాలని పవన్‌కుమార్‌రెడ్డి చెప్పేవారని గ్రామస్తులు తెలిపారు.

నరసరావుపేట ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో కార్గిల్ విజయ్ దివస్

ప్రజాశక్తి -నరసరావుపేట

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పరిధిలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ, జాతీయ జెండానుఎగురవేస్తూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన జవాన్ల పట్ల గౌరవం తెలిపారు. విద్యా ర్థులు కార్గిల్ యుద్ధం మహత్తును వివరిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డా.నాగోతు ప్రకాష్ రావు, డైరెక్టర్ నాగోతు సబితా, ప్రిన్సిపాల్ రేఖాపులేకర్, ఎన్సీసీ కేర్‌టేకర్ ఎం. భూపతి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. డాక్టర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశ భక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో కాశయ్య

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులివ్వండి

ప్రజాశక్తి - నకరికల్లు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేచారపు అనురాధ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఎంపీడీవో కాశయ్య మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం తహశీల్దార్ పుల్లారావు మాట్లాడుతూ అర్హత ఉన్న పేదవారు ఇంటి నివేశన స్థలాలకు కోసం అర్జీలు పెట్టుకోవాలన్నారు. మండలంలో రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయనీ, రీసర్వే జరిగిన భూముల గ్రామాలలో ఆగస్టు 15వ తేదీన పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తామన్నారు. మండల వ్యవసాయ శాఖాధికారి దేవదాసు మాట్లాడుతూ ప్రతి రైతు పంటలకు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. రైతులు ఈనెల 31వ తేదీ వరకు పంటల బీమా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కావడం లేదన్నారు. వారిపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఈ ఓపిఆర్డి కొమ్మవరపు వెంకటప్రసాద్, మండల పశు వైద్యాధికారి వంశీ, ఏఈలు, రాములునాయక్, సురేష్, అంగన్వాడి సూపర్వైజర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విస్తృత సేవలు

ప్రజాశక్తి - రొంపిచర్ల

డాక్టర్ పి.జగన్ నరసింహారెడ్డి

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజానీకానికి విస్తృత సేవలందిస్తోంది. అద్దంకి, నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిలో రొంపిచర్ల మండలం ఉండటం తో ప్రజల ఆరో గ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మండల కేంద్రం రొంపిచర్ల, విప్పర్ల రెడ్డి పాలెం గ్రామాలలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర రహదారి కావడంతో ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులకు మండలకేంద్రంలో వైద్యసేవలు అందిస్తున్నారు. సమీప మండల ప్రజలకు వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బంది సేవలందించడంతో పాటు వ్యాధుల తీవ్రత బట్టి జిల్లా కేంద్రమైన నరసరావు పేట ఏరియా వైద్యశాల, గుంటూరులోని సమగ్ర వైద్యశాల లకు సిఫార్సు చేసి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన సదు పాయాలు ఉండటంతో ప్రస్తుతం రొంపిచర్ల మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోజూ సుమారు 200 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. విషజ్వరాలు, డయే రియా, జలుబు, చర్మవ్యాధుల బారినపడ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. డెంగ్యూ, మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ఆరోగ్యాధికారి పి.జగన్ నరసింహారెడ్డి తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందితోపాటు ప్రజల్లో కనీస అవగాహన ఉండాలని, గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని తెలిపారు. దోమకాటు బారిన పడకుండా దోమ తెరలు వాడటంతో పాటు, కాచి వడపోసిన స్వచ్ఛమైన నీరు తాగాలని తెలిపారు.

వైసిపి శ్రేణులపై కేసులకు డబ్బు లేకుండా న్యాయసేవలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

కూటమి రెడ్‌బుక్ పాలనలో వేధింపులకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైసిపి నాయకులు, కార్యకర్తల వద్ద ఎటువంటి నగదు తీసుకోకుండా సేవా భావంతో వైసిపి లీగల్‌టీం న్యాయసేవలు, సలహాలు సూచనలు అందజేయాలని వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి కోరారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేట సన్నిధి ఫంక్షన్ హాలులో శనివారం పల్నాడు జిల్లా వైసిపి న్యాయవాదుల సదస్సు జరిగింది. సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ శ్రేణులపై కేసులు ఏ విధంగా పెట్టాలో, ఏయే సెక్షన్లు బనాయించాలో, రిమాండ్ రిపోర్టు ఎలా తయారు చేయాలో టిడిపి రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుండి పోలీసులకు సమాచారం ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే పల్నాడు జిల్లా వైసిపి నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా రాజకీయ పరమైన కేసులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో లీగల్ సెల్ అవసరం ఉందని లీగల్ టీం మెరుగైన న్యాయ సేవలు అందించాలని కోరారు. వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.మనోహర్ రెడ్డి, పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు రోళ్ల మాధవి, మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి కీలక నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నా రన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ తప్పకుండా విజయం సాధిస్తుందని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవు తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లీగల్ సెల్ కమిటీలను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేసుకొని వైసీపీ లీగల్ సెల్‌ను బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా వైసీపీ న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి

అభ్యున్నతి సాధించేలా ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో వెలుగు సిబ్బందికి సమీక్షా సమావేశం, అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సభ్యులకు అందించేలా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యులకు కావలసిన యూనిట్లను ఎంచుకొని తద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచుకొనే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులను తయారు చేయాలని సూచించారు. సభ్యులకు తమ పొదుపులు, బ్యాంకు లింకేజ్, సిఐఎఫ్, ఉన్నతి, స్త్రీనిధి ద్వారా రుణాలు ఇస్తారని తెలిపారు. సమావేశంలో డిపిఎంలు డేవిడ్, శ్రీనివాస్, రాంబాబు, శ్రీనివాసరావు, మల్లేశ్వరి, స్త్రీనిధి ఏజిఎం నరసింహారావు, ఏ పిఎంన్‌లు సునీత, కృష్ణ ప్రియ, వాసు బాబు, రాజారత్నం, రమేష్ బాబు, మండల సమాఖ్య ప్రతినిధులు, ఎల్సీలు, సిసిలు, అకౌంటెంట్‌లు, విఓఏలు పాల్గొన్నారు.

మండల పరిధిలో బొప్పుడి గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్, ముఖ్య అతిథి హీరాలాల్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఏపిఎం రాజారత్నం తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామంలోని ఆజాద్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రజా ప్రతి నిధులకు ఎన్ఆర్జిఎస్ పని దినాలను పెంచుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. హెచ్.డి. ఏపీఎం ప్రియదర్శిని మండల ఏపిఎం రాజరత్నం టిడిపి నాయకులు అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్, ఎంపీపీ స్కూల్ హెడ్‌మాస్టర్ పి. శివ లింగేశ్వర రావు, పంచాయితీ సెక్రటరీ కే.లూధర్, సీసీపద్మ, వివోఏలు ఇమాంబి, అరుణ, రజిని, మస్తానమ్మ, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం కోలొకేటె ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంటెపూడి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యలో శనివారం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమంపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ కుమార్ మాట్లాడుతూ మంచినీరు, పొగాకు తీసుకోవడం వలన ప్రజలు ఫ్లోరోసిస్ బారిన పడతారని ప్రజలకు వివరించారు. కంటెపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5వ తరగతి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో కమ్యూనిటీ సర్వే చేయాలని వివరించారు. ఆరోగ్య సూపర్వైజర్ నాని, జి. చిన్న కోటమ్మ, నాగలక్ష్మి అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజ్ చేసిన మద్యం దుకాణాలు

బేతపూడిలో మద్యం దుకాణం సీజ్

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని బేతపూడి గ్రామం ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు రూ.20 నుండి 50ల వరకు మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు శనివారం ఎక్సైజ్ సీఐ జి.యశోద తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధిక ధరలు మద్యం విక్రయాలు చేస్తున్న హరి కార్తికేయ మద్యం షాపుపై కేసు నమోదు చేసి సీజ్ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నియమనిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయించిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కౌలురైతులు గుర్తింపు కార్డు తీసుకోవాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కౌలు రైతులు అందరు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున పొలం కౌలుకు సాగు చేసుకునే ప్రతి రైతు కౌలుకార్డు తప్పని సరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. పంట నమోదు, రాయితీపై విత్తనాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వం ద్వారా పంట మద్దతు ధరకు అమ్ముకునేందుకు, సున్నా వడ్డీ పంట రుణాలు వర్తించాలంటే కార్డు తప్పనిసరి అని తెలిపారు. కౌలు రైతు కార్డు కోసం, యజమాని పొలం పాస్‌బుక్ జిరాక్స్, కౌలు రైతు ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబరు, పాస్ ఫోటోతో సంబంధిత విఆర్ఓని సంప్రదించాలని పేర్కొ న్నారు. కార్డు పొందాక గ్రామంలోని రైతుసేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

పౌష్టికాహార కిట్లను అందుకున్న మహిళలు

పౌష్టికాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

రోటరీ డిస్ట్రిక్ట్ 3150 డిజిగ్నేటెడ్ ప్రోగ్రాం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కార్యక్రమాన్ని పట్టణంలోని మండాది రోడ్డులోని చెంచుకాలనీలో శనివారం నిర్వహించారు. కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 30మంది గర్భిణీలకు, బాలింతలకు, మహిళలకు పౌష్టిక ఆహారపు కిట్లను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకోటయ్య పాల్గొని గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకునే పౌష్టికాహారం గురించి వివరించారు. డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకి ఎటువంటి పౌష్టికాహారం అందించాలి, వర్షాకాలంలో వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, కార్యదర్శి ఆలేటి కోటేశ్వర రావు, కోశాధికారి యనమదల వెంకటరామయ్య, రోటరీ క్లబ్ సభ్యులు పఠాన్ నాగూర్‌వలి, చెరుకూరి నరసింహా రావు, పోలూరి శ్రీనివాసరావు, సిద్ధంరాజు, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన సి కార్మికులు

235వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 235 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, కమిటీ సభ్యులు కె.ఆదినారాయణ, వై.సాంబశివరావు ప్రారంభించారు. దీక్షలో కె.హగ్గయ్య, కొండా ఏడుకొండలు, అంకమ్మ, వి.రిబ్కా, వి.లక్ష్మిలు కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులుకే స్టీవెన్ మాట్లాడుతూ కార్మికుల నష్టపరిహారం కోసం వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా దీక్షలలో కూర్చున్న కార్మిక సోదరులందరికీ అభినందనలు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్పించుకుని పేద కార్మికులమైన మాకు న్యాయం చేయాలని ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో యహోషువ, షేక్ సుభాని, బాషా, ఇస్మాయిల్, ఎం.ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరావు, బి.దానయ్య, సూర్యప్రకాశరావు, ఖాసీం, ఆరిఫ్ మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేడికొండూరు తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాఘవరావు

ప్రజాశక్తి - మేడికొండూరు

తహశీల్దార్ రాఘవరావు

మేడికొండూరు మండల నూతన తహశీల్దార్‌గా జి.రాఘవ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సచివాల యంలోని ఈడబ్ల్యూఎస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ ఆయన ఇక్కడకు డిప్యూటేషన్‌పై మీద ఇచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ఎం.హరిబాబు తుళ్లూరుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి రెవెన్యూకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. రైతులు తమ పొలాల యొక్క కొలతలకు సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తానని కోరారు.

మాట్లాడుతున్న సంఘ సభ్యులు

అధ్వాన రోడ్లపై పాలకులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటి నిర్మాణానికి పాలకులు చర్యలు తీసుకోవాలని పట్టణ పరిసర ప్రాంతా అభివృద్ధి సంఘం అధ్యక్షులు దర్శి శివ కోటేశ్వరరావు కోరారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం సభ్యులు సమావేశమై వివిధ సమస్యలపై చర్చించారు. రోడ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, ఫుడ్ కమిటీ సమావేశాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా విఎస్సార్ కళాశాల నుంచి సోమసుందరపాలెం వరకు, ఐతానగర్ నుంచి నేలపాడు వెళ్లే రోడ్డు, పెదరావూరు- కూచిపూడి మెయిన్ రోడ్డు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. వేమూరు నియోజకవర్గ పరిధిలో కొన్ని రోడ్లు అధ్వానంగా ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాలో తరచుగా అంతరాయం ఏర్పడు తుందని, అప్రకటిత విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారని అన్నారు. సమస్యలపై పాలకులు, అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఆర్.ఎస్.శంకర్‌రావు, అబ్దుల్ ఆరిఫ్, సోమయ్య శాస్త్రి, వై.రమేష్, రాజేష్, ఎస్.సత్యనారాయణ, వాసుదేవ నాయుడు, కె.సత్యనారాయణ, కె.రఘు, కె.అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శన చూపుతున్న డాక్టర్లు

ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

టిసిటి ఇండియా 2025 సదస్సులో ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజ్ తన వైద్య నైపుణ్యాన్ని, అత్యాధునిక సాంకేతికతను ప్రదర్శిస్తూ అత్యంత సంక్లిష్టమైన హృదయ శస్త్రచికిత్సను ప్రత్యక్షంగా నిర్వహించింది. ఈ మేరకు వివరాలను శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 73 ఏళ్ల వయస్సు గల రోగి మీద ఈ శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఇతనికి తీవ్రమైన క్యాల్సిఫైడ్ కొరోనరీ లెషన్లు (సున్నితపడిన హృదయ ధమని అవరోధాలు) ఏర్పడగా ఈ చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. ఈ చికిత్సలో లెషన్ సిద్ధీకరణకు ఆర్బిటల్ అథెరెక్టమీలిలి (orbital atherectomy) స్టెంట్ ఖచ్చితంగా ఉంచడానికి ఆల్టియాన్ 2.0 OCT (Optical Coherence Tomography) సాంకేతికత ఉపయోగిం చినట్లు చెప్పారు. ఈ అత్యుత్తమ చికిత్స ఎన్టీఆర్ వైద్య సేవ పథకం క్రింద ఉచితంగా నిర్వహించినట్లు చెప్పారు. వనరులు లేని రోగులకు ప్రపంచ తరహా వైద్యం అందించాలన్న ఈ సంస్థ యొక్క నిబద్ధతను ఇది మళ్లీ నిరూపించిందనీ చెప్పారు. ఈ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులను, వైద్య బఅందాన్ని అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు ప్రశంసించారు. డాక్టర్ జాన్‌సతీష్, డాక్టర్ అవుల సురేంద్రల పర్యవేక్షణలో శస్త్రచికిత్స బృందంలో డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ సుభాష్, డాక్టర్ రఘునందన్, డాక్టర్ రవితేజ పాల్గొన్నారు.

పి4 సర్వే ద్వారా పేదరిక నిర్మూలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బంగారు కుటుంబాలతో మాట్లాడుతున్న కమిషనర్

సంపన్నుల సరసన పేదలను చేర్చడమే పి4 ప్రధాన ఉద్దేశమని తెనాలి మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతిరావు అన్నారు. బంగారు కుటుంబాల సాధికారతే ప్రధాన లక్ష్యంగా తెనాలి పూలే కాలనీలో శనివారం పి4 సర్వే నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి అదేశాలానుసారం నిజమైన పేదలను సంపన్నుల సరసన చేర్చే విధంగా బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. వారి బ్రతుకుతెరువుకు కావాల్సిన ఆర్థిక వనరులను అడిగి తెలుసుకున్నామన్నారు. పూలే కాలనీలో నలుగురు బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. పి4 సర్వే ద్వారా సంపన్నులు వారికి మార్గదర్శకులుగా భాగస్వామ్యం అవుతారన్నారు. కార్యక్రమంలో పి4 సర్వే బృందం బంగారు కుటుంబాల వివరాలను నమోదు చేసుకున్నారు.

కెఎల్‌యులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కె. సిహెచ్. శ్రీ కావ్య తదితరులు

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా పూర్వ విద్యార్థుల దశాబ్ద కలయిక- 2015 బ్యాచ్ కార్యక్రమం శనివారం వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు 130 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొనగా.. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కె. సిహెచ్. శ్రీ కావ్య, కో-కన్వీనర్ డాక్టర్ కె. సోని, కొంతమంది పూర్వ విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి భక్తిగీతంతో ప్రారంభించారు. డాక్టర్ శ్రీ కావ్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో విద్యా రంగానికి అవసరమైన అభివృద్ధులను వెంటనే అమలు చేస్తామని చెప్పారు. కెఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ పూర్వ విద్యార్థులు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం, పూర్వ విద్యార్థులకి గుర్తుగా జ్ఞాపికలను అందజేశారు. తరువాత పూర్వ విద్యార్థులు అందరు క్యాంపస్ ను సందర్శించి, తమ పాత అధ్యాపకులను కలసి పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి, ప్రత్యేకించి హాజరైన పూర్వ విద్యార్థులకి హృదయపూర్వక డాక్టర్ శ్రీ కావ్య కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

మండల పరిధిలోని నంబూరు, వెనిగండ్ల, కొప్పురావూరు, వెంకటకృష్ణాపురానికి చెందిన ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలిచింది అని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. శనివారం సంబంధిత కుటుంబాలకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయనిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడం తోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శ్రీనివాసరావు, కోడూరి కనకరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చేనేతల పోరాట యోధుడు ప్రగడ కోటయ్య

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో సహకార సంఘాలను నెలకొల్పి, చేనేత ప్రజల-కార్మికుల ప్రయోజనాల కోసం అహరహం కృషి చేసిన పోరాట యోధుడు.. ప్రజా బంధు ప్రగడ కోటయ్య అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం చేనేత పోరాటయోధుడు ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు మంజూరు

ఎమ్‌టిఎంసి కమిషనర్ అలీం బాషా

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని పేదలు సంబంధిత సచివాలయాల్లో కానీ, నగర పాలక సంస్థ కార్యాలయంలో కానీ సంప్రదించి కావలసిన ధ్రువీకరణ పత్రాలు జతపరచి తగు వివరాలు పొందాలని నగర పాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. నగర పాలక సంస్థ పరిధిలో పక్కా ఇల్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద పక్కా ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బెనిఫిషయరీ ల్యాండ్ కన్‌స్ట్రక్షన్ (బీఎల్ సీ) కింద అంటే సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారి వద్ద నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణ ఖర్చుల నిమిత్తం రూ.2.50 లక్షలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అలీం బాషా కోరారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు రోటరీ క్లబ్ కంటి పరీక్షలు

ప్రజాశక్తి - గుంటూరు

సృష్టిని వీక్షించే నేత్రాల రక్షణకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని రోటరీక్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ అధ్యక్షులు మన్నె అనూరాధ అన్నారు. స్థానిక ఎస్‌వివిఎన్ కాలనీలోని చిన్మయ విద్యాలయ ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్ ఆధ్వర్యంలో గుంటూరు సుదర్శిని కంటి ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో పాల్గొన్న పరిసర ప్రాంత పాఠశాలల విద్యార్థులకు ఆధునిక కంటి వైద్యపరికరాల ద్వారా పరీక్షలు నిర్వహించారు. గుంటూరు జిల్లా రోటరీ క్లబ్ ఆదర్శ్ కార్యదర్శి నందిపాటి వాణీకుమారి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు ఉపయోగించడం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయని, పిడిఎఫ్‌ల రూపంలో వున్న పాఠ్యాంశాలను సెల్ ఫోన్‌లలో చదవడం పూర్తిగా నిషేధించాలని ఆమె అన్నారు. పేద విద్యార్థుల నేత్ర లోపాలను నివారించేందుకు రోటరీ క్లబ్ ఆదర్శ్ ద్వారా ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుదర్శిని కంటి ఆసుపత్రి డైరెక్టర్, రోటేరియన్ డాక్టర్ దుర్గా చైతన్య తెలిపారు. కార్యక్రమంలో రొటేరియన్ అశోక, సుదర్శిని కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నివేశన స్థలాలు పరిశీలిస్తున్న తహశీల్దార్, సిబ్బంది

ఇళ్ల స్థలాల పున:పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

పేదలకు కేటాయించిన నివేశన స్థలాలను తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ శనివారం పున:పరిశీలించారు. గత ప్రభుత్వంలో పేదలకు నివేశన స్థలాలు కేటాయించేందుకు పెద్ద ఎత్తున భూసేకరణ చేసి, జగనన్న కాలనీల పేరట నివేశన స్థలాలు కేటాయించిన సంగతి తెలిసిందే. లబ్ధిదారుల ఎంపిక, నివేశన స్థలాల కేటాయింపు పారదర్శకంగా జరిగిందా? లేదా? అన్న విషయాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది స్థలాలను పరిశీలిస్తున్నారు. ఆయన వెంట వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న భూపాల్

సుమేధలో అబ్దుల్ కలాం వర్ధంతి

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఓ కాలనీలోని సుమేధ హైస్కూల్లో శనివారం మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కలాం యువఫౌండేషన్ వ్యవస్థాపులు పి.భూపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థి స్థాయి నుండి గొప్ప శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఎదిగిన అబ్దుల్ కలాంను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి, ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకలలో పాల్గొన్న డైరెక్టర్లు అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి

శ్రీమేధలో ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు

అవగాహనతోకూడిన అభ్యసనం ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి సాధ్యం అవుతుందని శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ అన్నారు. శనివారం కొత్తపేటలోని పచ్చిపులుసు కళ్యాణ మండపంలో శ్రీమేధ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యపట్ల చులకన భావం విడనాడాలని, ప్రపంచం ఆర్థిక పరిపుష్టికి కామర్స్ నిపుణులే మూలస్థంబాలన్నారు. సిఎ హరనాధ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్‌డే వేడుకల ద్వారా సీనియర్, జూనియర్ విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. ఇటీవల ఇంటర్‌లో స్టేట్ టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మలి విడతలో ఏడు గ్రామాలకే పరిమితం

విశ్లేషణం

రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా సిఆర్‌డిఏ రెండో విడత భూసమీకరణకి కొన్ని పరిమితులు నిర్దేశించినట్టు తెలిసింది. మొత్తం 24 గ్రామాల్లో 44 వేల ఎకరాల భూములను సమీకరణలో తీసుకోవాలని తొలుత నిర్ణయించినా ఎక్కువ గ్రామాల్లో రైతుల నుంచి సానుకూలత రాకపోవడం వల్ల తొలి విడతలో ఏడు గ్రామాల్లో దాదాపు 20,494 ఎకరాలను సమీకరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలుస్తోంది. అమరావతి మండలం వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి (లేమల్లే), తుళ్లూరు మండలం వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లోని మొత్తం 20,494 ఎకరాల భూమి ఉన్నట్టు గుర్తించారు. ఇందుకు సంబంధించి త్వరలో గ్రామాల వారీగా నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిసింది. 2015లో తుళ్లూరు మండలంలో మినహాయించిన వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలను మలివిడతలో సమీకరణకు ఎంపిక చేశారు. అయితే ఈ మూడు గ్రామాల రైతులు కూడా పూర్తిస్థాయిలో సమీకరణకు అంగీకరించలేదు. కొంత మంది 2015 లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలకి ఇప్పుడు ఉన్న భూముల ధరలకి తీవ్ర వ్యత్యాసం ఉందని రైతులు చెబుతున్నారు. రాజధాని 29 గ్రామాల్లో మెట్ట ప్రాంతాల్లో 10 ఏళ్ల క్రితం గరిష్టంగా రూ. 30లక్షల వరకు ఉండగా ప్రస్తుతం అమరావతి, తాడికొండ, పెదకాకాని మండలాల్లో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3కోట్ల వరకు పలుకుతున్నాయి. దీంతో ప్రస్తుతం ప్రభుత్వానికి భూములు ఇవ్వడానికి రైతులు వెనుకంజ వేస్తున్నారు. అంతేగాక 2015లో సమీకరణలో తీసుకున్న రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదని ముందు వారికి ఇచ్చిన తరువాత తాము భూములు ఇస్తామని రైతులు వాదిస్తున్నారు. ఈనేపధ్యంలో మొత్తం 24 గ్రామాలలో ఒకేసారి హడావుడి,గందరగోళం సృష్టించడం కన్నా దశల వారీగా సమీకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైల్వే, జాతీయ రహదారి, అవుటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులకు అవసరం అయితే భూసేకరణ చేయాలని యోచిస్తున్నారు. కొంత మంది టిడిపి అనుకూల రైతులు భూములు ఇవ్వడానికి తాము సిద్ధమేనని అయితే రిటన్ బుల్ ప్లాట్ ల కేటాయింపు లో ప్యాకేజి పెంచాలని డిమాండ్ తెరపైకి తీసుకు వచ్చారు. 10 ఏళ్ల క్రితం ఉన్న ధరలను ప్రామాణికంగా తీసుకొని అప్పటి ప్యాకేజి నీ ఇప్పుడు అమలు చేయటం సరికాదని రైతులు వాపోతున్నారు. మలి విడత భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న వారిలో అన్ని పార్టీల వారు ఉన్నట్లు తాడికొండ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో సమాచారం రావడంతో ప్రభుత్వం తొలి విడత 7 గ్రామాలకు పరిమితం అయినట్టు చెబుతున్నారు. 29 గ్రామాల పరిధిలో రైతులకు కేటాయించిన 54 వేల రిటన్ బుల్ ప్లాట్లకు గతంలో కన్నా ధరలు తగ్గాయి. మలి విడతలో 44 వేల ఎకరాలను సమీకరణ ద్వారా తీసుకుంటారన్న సమాచారంతో రాజధాని గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. దీంతో రాజధాని రైతులు కూడా ఈ అంశంపై ప్రభుత్వ పెద్దలతో చర్చించారు. తమ భూముల ధరలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెలగపూడి, మందడం తదితర గ్రామాల్లో గత ఏడాది ఇదే సమయంలో గజం రూ.60 వేల నుంచి రూ.70వేలు ఉండగా ప్రస్తుతం ఈ ధర రూ.40 వేలనుంచి రూ.50 వేలకు తగ్గింది. అలాగే నెక్కలు, అనంతవరంలో గత ఏడాది రూ.40 వేలు ఉండగా ప్రస్తుతం రూ.25 వేల నుంచి రూ.30 వేలకు తగ్గింది. తుళ్లూరు తదితర గ్రామాల్లో రూ.30 వేలకు తగ్గింది. మలి విడత పూలింగ్ వల్ల ధరలు తగ్గాయని 2015లో భూములు ఇచ్చిన రైతులు వాపోతున్నారు. రాజధాని రైతుల నుంచి వత్తిడి, తాడికొండ మండలం రైతుల డిమాండ్ తదితర అంశాలనేపధ్యంలో మలివిడతలోనే తొలుత 7 గ్రామాలకు పరిమితం కావాలని నిర్ణయించారు.

(ఏ.వి.డి. శర్మ)

కేసుల విచారణ వేగవంతం : ఎస్పీ సతీష్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి సతీష్‌కుమార్, పోలీసు అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

నేరాలు జరిగినప్పుడు పోలీసులు తక్షణం స్పందించి కేసులు నమోదు చేసి విచారణ వేగవంతంగా ముగించి కోర్టులో ఛార్జీషీట్లు దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేట్లు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పి సతీష్ కుమార్ కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం నిర్వహించిన "అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కేసుల్లో ఉన్న పెండింగ్ అరెస్టులను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. కేసులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న 170 మంది యాక్టివ్ రౌడీ షీటర్ల పై నిరంతర నిఘా ఉంచాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా కేసుల్లో నిందితులు బెయిల్ పై ఉంటూ ఫిర్యాదుదారులను గానీ, సాక్షులను గాని బెదిరించే విధంగా ప్రవర్తిస్తూ బెయిల్ నిబంధనలను ఉల్లంఘించిన ఎట్ల వారి పేర్లు రద్దు అయ్యే విధంగా చూడాలన్నారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం, విక్రయం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్న వ్యక్తులపై పిడి చట్టం కింద కేసు నమోదుచేసి, అరెస్ట్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లో పరిధిలోని సున్నితమైన, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి నగర శివారు ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, ముళ్ళ పొదలు మొదలగు ప్రాంతాల్లో నిఘా పెడుతూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. విజువల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా కల్పించాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణ సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది తప్పనిసరిగా బాడీ వార్న్ కెమెరాలు ధరించాలన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బర్కత్ అలీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖ న్యాయశాఖ మధ్య మంచి సంబంధాలు ఉండాలన్నారు. తద్వారా కేసుల విచారణ వేగవంతం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పోక్సో మరియు ఇతర కేసుల్లో ఛార్జ్ షీట్లను ఎటువంటి తప్పులు లేకుండా దాఖలు చేయాలన్నారు. ఏవైనా న్యాయ సలహాలు అవసరమైతే ఎపుడైన మమ్మల్ని సంప్రదించవచ్చునని తెలిపారు. వివిధ కేసుల్లో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులను సన్మానించారు.

జోయాలుక్కాస్‌లో డైమండ్ జ్యూవెలరి ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

ప్రదర్శనలో ఉంచిన డైమండ్ కలెక్షన్లను చూపిస్తున్న ఎమ్మెల్యే

జోయాలుక్కాస్ వారి ప్రతిష్టాత్మకమైన బ్రిలియెన్స్ డైమండ్ జ్యువెలరీ షో గుంటూరులో శనివారం ప్రారంభించారు. ఈ షోను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ సాహసవంతమైన బ్రైడల్ రూపకల్పనల నుండి తప్పనిసరిగా ఉండవలసిన సమకాలీన ఆభరణాలు వరకు షోలో ఉన్న ప్రతి ఆభరణం ఏదైన ఒక ప్రత్యేకమైనది అందించడానికి రూపొందించబడిందని తెలిపారు. ఈపరిమిత ఎడిషన్ డిజైన్లు కేవలం ఎగ్జిబిషన్ ఉన్న సమయంలోనే లభిస్తాయని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కష్టమర్లు ఈ ప్రదర్శనలో రూ.1 లక్ష, అంతకంటే ఎక్కువ విలువ చేసే ప్రతి డైమండ్ జ్యూవెలరీ కొనుగోలుతో ఒక గ్రాము గోల్డ్ కాయిని ఉచితంగా అందుకుంటారని చెప్పారు. గుంటూరు షోరూంలో ఆగస్టు 10వ తేదీ వరకే ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందన్నారు. కావున నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జోయాలుక్కాస్ డిజిఎం రాజేష్‌కృష్ణ, రీజనల్ మేనేజర్ రెజిష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారేజిలోని నిర్వహణ పనులను పరిశీలిస్తున్న డిపిటిసి సామ్రాజ్యం

ఉచిత బస్సు పథకంపై సన్నాహాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మహిళలకు వచ్చేనెల 15 నుంచి ప్రారంభంకానున్న ఉచిత బస్సు సేవలపై శాఖాపరమైన సన్నాహాకాలు జరుగుతున్నట్లు ఆర్‌టిసి జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి (ఎఫ్ఎసి) డి.సామ్రాజ్యం తెలిపారు. తెనాలి ఆర్టీసీ డిపోను ఆమె శనివారం సందర్శించారు. డిపోలోని పలు విభాగాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలను డిపో మేనేజరు ఎ.రాజశేఖర్‌తో కలసి పరిశీలించారు. బస్సు స్థితిగతులపై గ్యారేజీ సిబ్బందితో మాట్లాడారు. పల్లెవెలుగు, అల్ట్రా డిలక్స్, సూపర్ లగ్జరీ, ఇంద్ర లాంటి 81 బస్సులు తెనాలి డిపో ద్వారా సేవలందిస్తున్నాయని తెలిపారు. డిపో ఆదాయం కాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. 15 లక్షల కిలోమీటర్లకుపైగా ప్రయాణం పూర్తిచేసుకున్న, కాలంచెల్లిన 13 బస్సులను నిలిపివేసినట్లు తెలిపారు.

వృద్ధులకు ముందుగానే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

వృద్ధురాలితో మాట్లాడుతున్న తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ

వృద్ధులకు ప్రతినెలా ముందుగానే రేషన్ పంపిణీ చేయా లన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం శనివారం రేషన్ పంపిణీని పట్టణ లో తహశీల్దార్ కె.వి. గోపాల కృష్ణ ప్రారంభిం చారు. వాస్త వానికి ప్రతినెల ఒకతో తేదీ నుంచి రేషన్ డీలర్ల వద్ద పంపిణీ జరుగుతుంది. అయితే షాపుకు వచ్చి రేషన్ తీసుకెళ్లలేని వృద్ధులు, వికలాంగులు, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి నాలుగు రోజులు ముందుగానే రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టారు. నెలాఖరులోగా పంపిణీ పూర్తి చేస్తామని దానికి తగిన విధంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రేషన్ షాపులకు అనుగుణంగా సిబ్బందిని కేటాయించినట్లు తాహశీల్దార్ వెల్లడించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం శనివారం నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, వికలాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని 15వ వార్డులో పంపిణీ కార్యక్రమం జరిగింది. సి ఎస్ డి టి భాషా, డీలర్ సంబోజు వేణు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు వికలాంగులకు రేషన్ పంపిణీ చేశారు.